ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

ది:12.04.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. మన దేశానికి ఎల్పిజి తీసుకొస్తున్న నౌక సురక్షితంగా పర్షియన్ గల్ఫ్ దాటింది అని ప్రభుత్వం ధృవీకరించింది.
2. పశ్చిమ బెంగాల్ లో శాసన సభ ఎన్నికల ప్రచారం తారాస్థాయికి చేరుకుంది. ఈ ఎన్నికలు బెంగాల్ అస్తిత్వాన్ని కాపాడేందుకు జరుగుతున్న పోరాటమని ప్రధానమంత్రి ప్రచార సభలో పేర్కొన్నారు.
3. పశ్చిమాసియాలో శాంతి స్థాపన కోసం ప్రయత్నాల్లో భాగంగా ఇరాన్, అమెరికా ప్రతినిధి బృందాలు ఇస్లామాబాద్ లో చర్చలు కొనసాగిస్తున్నాయి.
4. ఐపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ లో నిన్న పంజాబ్ కింగ్స్ సన్ రైజర్స్ హైదరాబాద్ ని ఓడించింది. ఈ రోజు లక్నో సూపర్ జెయింట్స్, గుజరాత్ టైటాన్స్ తోనూ, ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూర్ తోనూ తలపడతాయి.

-------------------------

**SONOWAL- LPG VESSEL**

కేంద్ర ఓడరేవుల, షిప్పింగ్ జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ, 24 మంది భారతీయ సిబ్బందితో కూడిన 'జగ్ విక్రమ్' (JAG VIKRAM) అనే భారతీయ నౌక పర్షియన్ గల్ఫ్ ప్రాంతం నుండి విజయవంతంగా బయలుదేరిందని తెలిపారు. సామాజిక మాధ్యమ వేదికగా ఈ సమాచారాన్ని పంచుకున్న సోనోవాల్, ఈ నౌకలో 20 వేల 4 వందల 12 మెట్రిక్ టన్నుల ఎల్పిజి (LPG) రవాణా అవుతోందని, ఇది ఈ నెల 15వ తేదీ నాటికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు.. పశ్చిమ ఆసియా ప్రాంతంలో ప్రయాణించే భారతీయ నౌకలు  నావికుల భద్రత కోసం ఓడరేవులు, షిప్పింగ్  జలమార్గాల

మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలు చేపట్టింది. ఈ ప్రాంతంలోని భారతీయ నావికులందరూ సురక్షితంగా ఉన్నారని, గత 24 గంటల్లో భారతీయ నౌకలకు సంబంధించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని స్పష్టం చేసింది. దేశీయ ఎల్‌పిజి సిలిండర్ల సరఫరా సాధారణంగానే ఉందని, నిన్న ఒక్కరోజే 51.5 లక్షలకు పైగా సిలిండర్లను పంపిణీ చేసినట్లు కూడా ప్రభుత్వం తెలిపింది. ఎల్‌పిజి నిల్వలు పెంచడం, నల్లబజారు విక్రయాలను అరికట్టడానికి దేశవ్యాప్తంగా నిఘా చర్యలు కొనసాగుతున్నాయని పెట్రోలియం ఖనిజ వాయువు మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. దీనిలో భాగంగా దేశవ్యాప్తంగా 3400 చోట్ల దాడులు నిర్వహించారు. ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు ఆకస్మిక తనిఖీలను ముమ్మరం చేసి, నిబంధనలు ఉల్లంఘించిన 214 ఎల్‌పిజి పంపిణీదారులపై జరిమానాలు విధించడమే కాకుండా, 55 పంపిణీ కేంద్రాలను సస్పెండ్ చేశాయి.

**NSD**

-----------------------------------

**MORN. JAISHANKAR UAE**

పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు ఆ ప్రాంతంలోని భారతీయ పౌరుల సంక్షేమంపై ఆందోళనల మధ్య, విదేశీ వ్యవహారాల మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో రెండు రోజుల పర్యటనను ప్రారంభించి అబుదాబిలో ఉన్నత స్థాయి చర్చలు జరిపారు. ఈ పర్యటనలో భాగంగా డాక్టర్ జైశంకర్ నిన్న యూఏఈ ఉప ప్రధాన మంత్రి విదేశాంగ మంత్రి షేక్ అబ్దుల్లా బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మారుతున్న ప్రాంతీయ పరిస్థితులు వాటి ప్రభావాలపై ప్రధానంగా చర్చించారు. అదే సమయంలో, ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసే మార్గాలను సహకారాన్ని ఇరువురు నేతలు సమీక్షించారు.

**NSD**

-----------------------------------

**MORN. WB-ELECTION CAMAPIGN**

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరుకుంది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీల అగ్రనేతలు జిల్లాల్లో భారీ బహిరంగ సభలను నిర్వహిస్తున్నారు. సీనియర్

బీజేపీ నాయకుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిన్న కత్వా, జంగీపూర్   కుష్మండిలలో మూడు ర్యాలీలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో గుర్తింపు   చొరబాట్ల అంశాలపై బీజేపీ గళాన్ని పెంచారు. 'తుష్టికరణ రాజకీయాలకు' అంతం పలకడానికి ఉమ్మడి పౌర స్మృతిని (UCC) అమలు చేస్తామని హామీ ఇచ్చారు.

**S/B – PM MODI**

అదే సమయంలో, బెంగాలీలు తమ స్వరాష్ట్రంలోనే మైనారిటీలుగా మారడానికి బీజేపీ అనుమతించబోదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పశ్చిమ బెంగాల్ గుర్తింపు   భవిష్యత్తును రక్షించే యుద్ధంగా మోదీ అభివర్ణించారు. అధికార టీఎంసీ ప్రభుత్వం తుష్టీకరణ రాజకీయాలపై   చొరబాటుదారుల మద్దతుపై ఆధారపడి నడుస్తోందని ఆయన ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వస్తే పారదర్శకమైన పాలన అందిస్తామని వాగ్దానం చేస్తూ, తృణమూల్ కాంగ్రెస్‌పై అవినీతి   దుష్పరిపాలన ఆరోపణలు చేశారు.

**S/B – PM MODI**

**NSD**

-----------------------------------

**TRIPURA-POLLING –TTAADC**

త్రిపుర గిరిజన ప్రాంతాల స్వయంప్రతిపత్తి జిల్లా మండలి (TTAADC) ఎన్నికల పోలింగ్ ఈ రోజు జరగనుంది. మొత్తం 28 స్థానాలకు గానూ 1,257 పోలింగ్ కేంద్రాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఓటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ ఎన్నికల్లో మొత్తం 173 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఓట్ల లెక్కింపు ఏప్రిల్ 17న జరగనుంది.

**NSD**

-----------------------------------

**FUR. REV. NT. IRAN-US TALK**

అమెరికా   ఇరాన్ మధ్య చర్చలు పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరుగుతున్నాయి. ఈ చర్చలు ముఖాముఖిగా జరుగుతున్నాయని వైట్ హౌస్ ధృవీకరించింది. దశాబ్దాల కాలంలో వాషింగ్టన్   టెహ్రాన్ మధ్య జరిగిన అత్యున్నత స్థాయి ప్రత్యక్ష చర్చలు ఇవేనని వైట్ హౌస్ పేర్కొంది. అమెరికా నిపుణుల బృందం ఇస్లామాబాద్‌లో ఉండగా, మరికొందరు నిపుణులు వాషింగ్టన్ నుండి ఈ చర్చలకు మద్దతు ఇస్తున్నారని తెలిపింది. ఈ చర్చల మధ్య అమెరికా

అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ, ఒప్పందం కుదిరినా కుదరకపోయినా పెద్ద తేడా ఏమీ ఉండదని వ్యాఖ్యానించారు. స్ట్రెయిట్ (జలసంధి) ప్రాంతంలో కార్యకలాపాలు కొనసాగుతున్నాయని, అమెరికా ఇప్పటికే విజయం సాధించిందని ఆయన విలేకరులతో అన్నారు.

ఇరాన్ ప్రభుత్వ మీడియా 'ప్రెస్ టీవీ' కథనం ప్రకారం, ఇస్లామాబాద్‌లో ప్రస్తుతం మూడవ నిర్ణయాత్మక రౌండ్ చర్చలు జరుగుతున్నాయి. గత రెండు రౌండ్ల తర్వాత, సంఘర్షణను ముగించడానికి ఇరాన్ ప్రతిపాదించిన 10 అంశాల ప్రతిపాదనపై ఒప్పందానికి రావడానికి ఇది తుది ప్రయత్నంగా పరిగణిస్తున్నారు.

**NSD**

-----------------------------------

**MORN. BIHAR ACCIDENT**

బీహార్‌లోని కటిహార్ జిల్లాలో జరిగిన ఒక ఘోర రోడ్డు ప్రమాదంలో 13 మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. నిన్న సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో కోఢా బ్లాక్‌లోని బాస్‌గఢా చౌక్ వద్ద జాతీయ రహదారి 31పై ఒక బస్సు పికప్ వాహనం ముఖాముఖి ఢీకొనడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో ఒక మోటార్ సైకిలిస్ట్ కూడా ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారందరినీ చికిత్స నిమిత్తం కోఢా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పూర్ణియా మెడికల్ కాలేజీకి తరలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, జార్ఖండ్ నుంచి ఒక మతపరమైన కార్యక్రమాన్ని ముగించుకుని భక్తుల బృందం పికప్ వాహనంలో పూర్ణియాకు తిరిగి వస్తుండగా, ఎదురుగా అతివేగంతో వచ్చిన బస్సు వారిని బలంగా ఢీకొట్టింది. మరణించిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ముఖ్యమంత్రి నితీష్ కుమార్ ప్రకటించారు. బీహార్‌లోని కటిహార్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం పట్ల రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

**NSD**

-----------------------------------

**ASHA BHOSALE HEALTH UPDATE**

ప్రముఖ గాయని ఆశా భోస్లేకు గుండెపోటు రావడంతో ముంబైలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి తరలించారు. ఆమెను వెంటనే ఆసుపత్రిలో చేర్పించి, ప్రస్తుతం అత్యవసర వైద్య సేవల (EMS) విభాగంలో చికిత్స అందిస్తున్నారు. బ్రీచ్ క్యాండీ ఆసుపత్రి వైద్యుడు డాక్టర్ ప్రతీత్ సందాని తెలిపిన వివరాల ప్రకారం, ఆమె ప్రస్తుతం వైద్యుల పర్యవేక్షణలో ఉన్నారని అవసరమైన వైద్య సంరక్షణ అందుతోందని వెల్లడించారు.

**NSD**

----------------------------------

**CHEETAH- BIRTH KUNO NATIONAL PARK**

మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్క్‌లో భారత్‌లో జన్మించిన ఆడ చిరుత పులి (చీతా) అడవిలో నాలుగు పిల్లలకు జన్మనిచ్చింది. భారత చీతా సంరక్షణ ప్రయాణంలో ఈ పరిణామాన్ని ఒక చారిత్రాత్మక మైలురాయిగా కేంద్ర పర్యావరణ, అటవీ వాతావరణ మార్పుల శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ అభివర్ణించారు. భారతదేశంలో జన్మించిన రెండో తరానికి చెందిన సుమారు 25 నెలల వయస్సు గల 'గామిని-KGP12' అనే ఆడ చిరుత, సహజ సిద్ధమైన పరిస్థితుల్లో విజయవంతంగా నాలుగు పిల్లలకు జన్మనిచ్చిందని యాదవ్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

**NSD**

----------------------------------

**MORN. IPL**

క్రికెట్‌లో, నిన్న రాత్రి చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌పై 23 పరుగుల తేడాతో విజయం సాధించి చెన్నై సూపర్ కింగ్స్ ఐపీఎల్ 2026లో తమ మొదటి విజయాన్ని నమోదు చేసింది. మరొక మ్యాచ్‌లో, నిన్న సాయంత్రం ముల్లన్‌పూర్‌లోని న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్ (PBKS), సన్‌రైజర్స్ హైదరాబాద్ (SRH) జట్టును ఆరు వికెట్ల తేడాతో ఓడించింది. ఈరోజు జరగనున్న మ్యాచ్‌లలో, మధ్యాహ్నం 3:30 గంటలకు లక్నో సూపర్ జెయింట్స్ గుజరాత్ టైటాన్స్ తలపడనుండగా, రాత్రి 7:30 గంటలకు ముంబై ఇండియన్స్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య పోరు జరగనుంది.

**NSD**

---------------------------------

**SUDHIR MP-II**
**12.04.2026**
**MORN. JAISHANKAR UAE**

External Affairs Minister Dr S Jaishankar began a two-day visit to the United Arab Emirates, holding high-level talks in Abu Dhabi amid ongoing tensions in West Asia and concerns over the welfare of Indian nationals in the region.

During the visit, Dr Jaishankar met UAE Deputy Prime Minister and Foreign Minister Sheikh Abdullah bin Zayed Al Nahyan on Saturday, where discussions focused on the evolving regional situation and its implications. The External affairs minister conveyed appreciation for the UAE government's support in ensuring the safety and well-being of the Indian community, while both sides reviewed cooperation and ways to deepen the Comprehensive Strategic Partnership between the two countries.

Earlier, in a post on X, Dr. Jaishankar said he began his visit to the UAE by interacting with members of the Indian community soon after his arrival. Dr. Jaishankar said, he spoke about the Government of India's efforts towards their well-being and security amid the West Asia conflict. He also highlighted the role of the Indian diaspora, appreciating their contributions to local society during these difficult times, as well as the support of the UAE government in ensuring the welfare of the Indian community.

Ministry of External Affairs said that the visit on 11th and 12th of April, aims to review close cooperation and further strengthen bilateral ties. The ministry also noted that Dr Jaishankar's visit, along with that of Union Petroleum and Natural Gas Minister Hardeep Singh Puri to Gulf nations, is part of efforts to reinforce India's energy security amid evolving regional dynamics in West Asia.

**<><>CB/VINOD KUMAR/DUBAI/MAIL/0514**

**BAIG:MS NP-I 11.04.2026**
**ASHA BHOSALE HEALTH UPDATE**

Legendary playback icon Asha Bhosle was rushed to Mumbai's Breach Candy Hospital today after reportedly suffering a cardiac arrest. She was immediately admitted and is currently undergoing treatment in the hospital's Emergency Medical Services unit. As informed by Dr. Pratit Samdani at Breach Candy Hospital, she is under close observation and receiving necessary medical care. The hospital is monitoring her condition and fans across the country are praying for her speedy recovery.

**<><><>SANGEETA/MADHURI PANGE/MUMBAI/MAIL/2150 HRS**

**BAIG: MS** **NP-II**
**11.04.2026**
**FUR. REV. NT. IRAN-US TALK**

Talks between the United States and Iran are underway in the Pakistani capital Islamabad, with the White House confirming that the negotiations are taking place face to face.

The White House said the meeting marks the highest-level direct engagement between Washington and Tehran in decades. It added that a full team of US experts is present in Islamabad, while additional experts are supporting the talks from Washington.

**Amid talks between, US President Donald Trump said it makes no difference whether a deal is reached. Speaking to reporters, Trump added that operations in the Strait were ongoing and asserted that the United States had already won.**

According to Iranian state media Press TV, now the third and decisive round of talks is underway in Islamabad. After two earlier rounds, this is being seen as a final attempt to reach an agreement on Iran's reported 10-point proposal to end the conflict, Press TV reported. The latest round follows exchanges of written texts between expert teams from both sides to build a framework and remove ambiguities in the draft proposals.

According to Iran's semi-official Tasnim News Agency, key issues include efforts toward a ceasefire in West Asia, the release of Iranian assets held by the US, and discussions on the Strait of Hormuz.

Iran's First Vice President Mohammad-Reza Aref warned that no agreement would be reached if the US prioritises Israel's interests in the

talks.

The US delegation is being led by Vice President JD Vance, along with special envoy Steve Witkoff and Jared Kushner, supported by senior advisers. Iranian Parliament Speaker and delegation head Mohammad Baqer Qalibaf, Foreign Minister Abbas Araghchi, and Deputy head of the Supreme National Security Council Ali Bagheri-Kani are participating in the talks.

The US Central Command (CENTCOM) said two Navy guided-missile destroyers transited the Strait of Hormuz as part of efforts to ensure maritime security and clear the waterway of sea mines. However, Iran’s armed forces have categorically denied the CENTCOM claim, saying American vessels are not entering the Strait of Hormuz and asserting that Iranian forces maintain control over the waterway.

Meanwhile, in a video statement, Israeli Prime Minister Benjamin Netanyahu, said the campaign against Iran is not yet over but claimed Israel has achieved historic gains and foiled Iran’s nuclear ambitions. He said Israel launched the campaign because Iran was close to acquiring nuclear weapons and had the capability to produce hundreds of missiles per day.

<><>BAIG/CB/PTI/IANS/NET/0310 HRS

**SUDHIR** **MP-II**
**12.04.2026**

**MORN. IPL**

In cricket, Chennai Super Kings defeated Delhi Capitals by 23 runs to register their first win of IPL 2026 at MA Chidambaram Stadium in Chennai, last night. Put in to bat first, Chennai Super Kings posted 212 for the loss of two wickets, riding on Sanju Samson’s superb unbeaten 115 off 56 balls and Ayush Mhatre’s 59. In reply, Delhi Capitals were bundled out for 189 in 20 overs, with Tristan Stubbs top-scoring with 60. For Chennai, Jamie Overton picked up a four-wicket haul, while Anshul Kamboj took three wickets. Sanju Samson was named player of the match.

In an another match, Punjab Kings (PBKS) beat Sunrisers Hyderabad

(SRH) by six wickets in Mullanpur, New Chandigarh last evening. Batting first, SRH scored 219 runs for six in their 20 overs, with the help of Abhishek Sharma's 74 off 28 balls. In reply, Punjab overhauled the target, losing four wickets with seven balls to spare, with skipper Shreyas Iyer unbeaten on 69 off 33 balls. With this victory, Punjab Kings becomes the first team in T20 cricket history to successfully chase 200-plus totals 10 times.

In Today's fixtures, Lucknow Super Giants will play against Gujarat Titans at 3:30 PM and Mumbai Indians will take on Royal Challengers Bangalore 7:30 PM.

**<>CB/BAIG/0424**

**SUDHIR MP-I 12.04.2026**
**MORN. BIHAR ACCIDENT**

In Bihar, 13 people have been killed and many others injured in a tragic road accident in Katihar district. The accident occurred at around 6 PM last evening near Basgadha Chowk in Kodha block on National Highway 31, when a bus collided head-on with a pickup vehicle. A motorcyclist was also killed in the incident. All the injured have been admitted to Kodha Primary Health Centre and Purnea Medical College for treatment.

According to local residents, a group of devotees was travelling in the pickup vehicle from Jharkhand after completing a religious ritual and was returning to Purnea. The speeding bus coming from the opposite direction rammed into the pickup, leading to the accident.

Katihar Superintendent of Police, Shikhar Chaudhary, has confirmed the incident.

Chief minister Nitish Kumar has expressed deep sorrow over the loss of lives in the tragic road accident. Expressing condolences to the bereaved families, the Chief minister announced that an ex-gratia of 2 lakh rupees each will be provided from the Chief Minister’s Relief Fund to the next of kin of the deceased. The injured will be given financial assistance of 50,000 rupees.

**<><><>CB/SAVITA PAREEK/PATNA/MAIL/0500**

**SUDHIR MP-I**
**12.04.2026**

**PREZ/VP/PM - CONDOLENCES KATIHAR**

President Droupadi Murmu, Vice President C. P. Radhakrishnan and Prime Minister Narendra Modi have expressed grief over the loss of lives in a road accident in Katihar district of Bihar. In a social media post, President Murmu described the news as deeply distressing. She conveyed her condolences to the bereaved families and prayed for the speedy recovery of those injured.

In a post on X, the Vice President also extended his condolences to the affected families and prayed for the early recovery of the injured.

Prime Minister Narendra Modi has called the mishap in Katihar extremely painful. In a social media post, Mr Modi expressed condolences to those who have lost their loved ones and wished for the recovery of the injured at the earliest. The Prime Minister also announced an ex-gratia of two lakh rupees from Prime Minister's National Relief Fund, that would be given to the next of kin of each deceased. The injured would be given 50 thousand rupees.

**<><><> CB/VISHNU/BHANU/0454**

**SUDHIR** **MP-I**
**12.04.2026**
**SONOWAL- LPG VESSEL**

Union Ports, Shipping and Waterways Minister Sarbananda Sonowal said that Indian-flagged vessel JAG VIKRAM, navigated by 24 Indian crew members, successfully sailed out of the Persian Gulf region. In a social media post, Mr Sonowal informed that the Cargo carries 20 thousand four hundred 12 Metric Tonnes of LPG and its estimated time of arrival is 15th of this month .

**<><>CB/SUPARNA/ADITYA/0502**